శనివారం 12 అక్టోబరు 2024

ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/






విలేకరులు కావలెను

RNI NO T/TG/2024/1093

Cell: 7013794396

అతితక్కువ కాలంలో 65వేలకు పైగా రీడర్ల మనసు దోచుకున్న ఇయ్యాల్టి న్యూస్ లోకల్ 2 గ్లోబల్ ... ఈ పేపర్ డైలీ పత్రికలో పని చేయుటకు తెలంగాణ వ్యాప్తంగా విలేకరులు కావలెను. కనీస విద్యార్హత కలిగి జర్నలిజంపై ఆసక్తి, తెలుగులో టైప్ చేయగలవారై ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలతో పాటు అన్ని మండలాల వారిగా విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత.. ఆసక్తి ఉన్న వారు వెంటనే సంప్రదించండి.

OFFICE ADDRESS
RRR MEDIA, PATELNGAR, AMBARPET, HYD-500013
email id.ramannews9@gmail.com






రాజ్‌నాథ్ సింగ్ కాళ్లు మొక్కిన బండి సంజయ్ 2లో



ఛీ.. ఛీ..నిజంగా కామానికి కళ్లు లేవు.. సమాధి నుండి బాలిక డెడ్ బాడీ తీసి సెక్స్..! 2లో



'హాయ్ ఫ్రెండ్స్.. ఇది మా ఫస్ట్ నైట్'..అంటూ నెట్టింట్లో వీడియో షేర్ చేసిన శరం తప్పిన జంట...? 3లో



భారత్‌పై ఆంక్షలు విధించేందుకు సిద్ధమైన కెనడా..ఎందుకంటే? 3లో

# దేశ భద్రత వేరు..రాజకీయాలు వేరు..

## నేవీ రాడార్ సెంటర్‌కు కేంద్రమంత్రి రాజ్‌నాథ్ శంకుస్థాపన..

ఇయ్యాల్టి న్యూస్, వికారాబాద్, అక్టోబర్ 15: భారత నేవీకి చెందిన వీఎల్ఎఫ్ కమ్యూనికేషన్ ట్రాన్స్‌మిషన్ స్టేషన్ రాడార్ సెంటర్‌కు మంగళవారం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శంకుస్థాపన చేశారు. వికారాబాద్ జిల్లా పూడూరు మండలం దామగుండం అటవీ ప్రాంతంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి బండి సంజయ్, తెలంగాణ స్పీకర్ ప్రసాద్ కుమార్, మంత్రులు, ఎంపీలు, పలువురు నేవీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దేశ రక్షణ విషయంలో రాజీపడబోమని.. రాడార్ స్టేషన్ నిర్మాణంలో నేవీకి పూర్తి సహకారం అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టంచేశారు. రాడార్ స్టేషన్ నిర్మాణంతో ఎవరికీ నష్టం లేదన్నారు. నేవీ రాడార్ స్టేషన్ దేశానికి ఎంతో ప్రయోజనకరమని.. కమ్యూనికేషన్ వ్యవస్థ మరింత బలంగా మారుతుందని కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్‌తో పర్యావరణానికి ఎలాంటి నష్టం లేదన్నారు.

**దామగుండం వివాదంపై స్పందించిన సీఎం రేవంత్**



పర్యావరణానికి వ్యతిరేకమంటూ దామగుండంలో నేవీ రాడార్ సెంటర్‌ను బీఆర్ఎస్ సహా పలు సంఘాలు వ్యతిరేకిస్తుండటంతో.. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి మరోసారి స్పందించారు. దేశ రక్షణ విషయంలో రాజీపడబోమన్నారు సీఎం రేవంత్. దేశ రక్షణ సంస్థలకు హైదరాబాద్ కేంద్రంగా ఉందని.. తెలంగాణ రాష్ట్రానికి ఇది మరో ముందడుగని తెలిపారు. దామగుండంపై చాలా మంది వివాదాలు చేయాలని చూశారన్న సీఎం రేవంత్.. రాడార్ స్టేషన్ నిర్మాణంతో ఎవరికీ నష్టం లేదన్నారు. తమిళనాడులో 34 ఏళ్లుగా రాడార్ స్టేషన్ ఉన్నా ఎలాంటి నష్టం జరగలేదని గుర్తు చేశారు. ప్రాజెక్టు ప్రాధాన్యతను తెలంగాణ సమాజం గుర్తించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

**నేవీ రాడార్ స్టేషన్ దేశానికి ఎంతో ప్రయోజనకరం- రాజ్‌నాథ్**

ఈ ప్రాజెక్ట్ మన దేశానికి అత్యంత ఉపయోగకరమైనదన్నారు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం కృషి చేసిన తెలంగాణ సీఎం రేవంత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. దేశం భద్రత వేరు.. రాజకీయాలు వేరు అని స్పష్టం చేశారు. దేశ భద్రత కోసం ఈ రకమైన స్టేషన్లు అత్యంత ముఖ్యమైనవని రాజ్‌నాథ్ తెలిపారు.



## దక్కని ఊరట.. క్యాట్ నిర్ణయంపై హైకోర్టుకు ఐఏఎస్‌లు..!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 15: డీవోపీటీ ఆదేశాలను సవాల్ చేసిన ఐఏఎస్?లకు కేంద్ర పరిపాలన ట్రిబ్యూనల్?లో నిరాశ ఎదురైన విషయం తెలిసిందే. డీవోపీటీ ఆదేశాలపై స్టే ఇచ్చేందుకు నిరాకరించిన క్యాట్.. డీవోపీటీ ఆదేశాల మేరకు ఐఏఎస్?లు తమ సొంత రాష్ట్రానికి వెళ్లాల్సిందేనని తీర్పు వెలువరించింది. క్యాట్?లో చుక్కెదురు కావడంతో ఐఏఎస్?లు హైకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. క్యాట్ ఆదేశాలను సవాల్ చేస్తూ 2024 అక్టోబర్ 16న హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసేందుకు సిద్ధమైనట్లు సమాచారం. అయితే, ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో పని చేస్తోన్న ఐఏఎస్ అధికారులు 2024 అక్టోబర్ 16వ తేదీ లోపు సొంత కేడర్ స్టేట్?లలో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. కానీ ఐఏఎస్?లు డీవోపీటీ ఆర్డర్?ను క్యాట్?లో ఛాలెంజ్ చేయగా అక్కడ నిరాశ ఎదురైంది. దీంతో క్యాట్ తీర్పును హైకోర్టులో సవాల్ చేసి.. తీర్పు అనంతరం రిపోర్ట్ చేయాలా లేదా అనే దానిపై నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. కాగా, తెలంగాణలో పని చేస్తోన్న ఏపీ కేడర్ ఐఏఎస్?లను తిరిగి ఏపీకి వెళ్లాలని.. ఏపీలో పని చేస్తోన్న తెలంగాణ కేడర్?కు చెందిన ఐఏఎస్ అధికారులు తెలంగాణ వెళ్లాలని డీవోపీటీ ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. దీంతో తెలంగాణలో పని చేస్తోన్న ఏపీ కేడర్ ఐఏఎస్ అధికారులు ఆమ్రపాలి, వాకాటి కరుణ, రొనాల్డ్ రాస్, వాణి ప్రసాద్, ఏపీలో పని చేస్తోన్న తెలంగాణ కేడర్ అధికారిని సృజన డీవోపీటీ ఆదేశాలను క్యాట్?లో సవాల్ చేశారు. సొంత కేడర్ స్టేట్లకు వెళ్లాలన్న డీవోపీటీ ఆదేశాలను రద్దు చేస్తూ.. తమను ప్రస్తుతం పని చేస్తోన్న రాష్ట్రాల్లోనే కొనసాగేలా ఉత్తర్వులు ఇవ్వాలని వేర్వేరుగా క్యాట్?కు విజ్ఞప్తి చేశారు. ఐఏఎస్?ల పిటిషన్లపై క్యాట్ 2024, అక్టోబర్ 15న విచారణ చేపట్టింది.

## కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు మహేష్ గౌడ్ వార్నింగ్?

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 15: కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ వార్నింగ్ ఇచ్చారు. మంగళవారం మెదక్ జిల్లా సమీక్ష నిర్వహించిన ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ శ్రేణులపై ఫైర్ అయ్యారు. పార్టీ లో క్రమశిక్షణ అనేది చాలా కీలకం అన్నారు. క్రమశిక్షణ ఉల్లంగిస్తే ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి విరివిగా తీస్కెళ్లాలని సూచించారు. ప్రజల మద్దతు ప్రభుత్వానికి సంపూర్ణంగా ఉండేలా కృషి చేయాలన్నారు. క్షేత్ర స్థాయి లో మరింత లోతుగా పని చేయాలన్నారు. రాబోయే ఎన్నిలకలో మనం మరింత గట్టిగా పని చేయాలని సూచించారు. నియోజక వర్గ ఇన్‌చార్జ్



భేషజాలకు పోకుండా కలిసికట్టుగా పని చేసి మంచి ఫలితాలు తేవాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. పార్టీ లో క్రమశిక్షణ అనేది చాలా కీలకం అన్నారు. క్రమశిక్షణ ఉల్లంగిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## బీఆర్ఎస్ రెండు నాల్కల ధోరణిలో మాట్లాడుతోంది: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 15: దామగుండం రాడార్ సెంటర్‌పై బీఆర్ఎస్ రెండు నాల్కల ధోరణిలో వ్యవహరిస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ రాడార్ సెంటర్ ఏర్పాటుకు 2017 డిసెంబర్ 12నే నేవల్ రాడార్ సెంటర్‌కు అనుమతులు వచ్చాయని, జీవో 44ను విడుదల చేసింది కూడా అప్పట్లో బీఆర్ఎస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. హైదరాబాద్‌లో మంగళవారం ప్రత్యేకంగా మీడియాతో మాట్లాడిన కిషన్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. దామగుండం రాడార్



స్టేషన్ ప్రాజెక్ట్ దేశ భద్రతకు సంబంధించిన ప్రాజెక్ట్ అని, ఈ ప్రాజెక్ట్ విషయంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఒకలా, ప్రతిపక్షంలోకి వచ్చాక ఒకలా మాట్లాడుతోందని మండిపడ్డారు. అప్పట్లో ఈ ప్రాజెక్ట్‌కు బీఆర్ఎస్ ల్యాండ్ ఎలాట్ చేయడంతో ఆలస్యం కావడం వల్లే ప్రాజెక్ట్ కూడా లేట్ అయిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం భూమి కేటాయించడంతో ప్రాజెక్ట్ ప్రారంభిస్తున్నామని చెప్పారు. అలాగే ఈ రాడార్ ప్రాజెక్ట్ వల్ల రాష్ట్రానికే మంచి పేరు వస్తుందని కిషన్ రెడ్డి

## గ్రేటర్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో నేడు కేటీఆర్ కీలక సమావేశం

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 15: హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అస్సెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) పై బీఆర్ఎస్ నేడు కీలక సమావేశం నిర్వహిస్తోంది. ఈ మేరకు జీహెచ్ఎంసీ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం కాబోతున్నారు. ఉదయం 10 గంటలకు తెలంగాణ భవన్ లో ఈ సమావేశం జరగనున్నది. హైడ్రా



కూల్చివేత్తలు, మూసీ నిర్వాసితుల విషయంలో ఇటీవల కేటీఆర్, హరీశ్ రావు తదితరులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈసందర్భంగా హైడ్రా బాధితుల తరపున బీఆర్ఎస్ కొట్లాడుతుందని ప్రకటించారు. అయితే హైడ్రా విషయంలో గ్రేటర్ బీఆర్ఎస్ పరిధిలోని మరికొంత మంది కీలక నేతలు సైలంట్ గా ఉన్నారనే చర్చ హాట్ టాపిక్ గా మారింది. దీంతో ఈ అంశంలో గ్రేటర్ పరిధిలోని నేతల మధ్య ఏకాభిప్రాయం లేదనే టాక్ రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నది. ఇదే సమయంలో గ్రేటర్ పరిధికి చెందిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి తాను టీడీపీలో చేరబోతున్నానని ప్రకటించారు. ఈ ఇటువంటి తరుణంలో హైడ్రా పేరుతో జీహెచ్ఎంసీ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేటీఆర్ సమావేశం కాబోతుండటం పొలిటికల్ కారిడార్ లో ఆసక్తిగా మారింది.

## బడులకు తాళాలు వేస్తారా..? క్రిమినల్ కేసులు పెట్టండి: మంత్రి పొన్నం

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 15: గురుకుల పాఠశాలల గేట్లకు తాళాలు వేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో 70 శాతం గురుకులాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయని, గత ప్రభుత్వం కొన్నేండ్లుగా కిరాయిలు కట్టలేదని, ఇవి తాము అధికారంలోకి వచ్చిన తర్వాత బకాయిపడ్డ కిరాయిలు కాదని అన్నారు. ప్రభుత్వం వాటిని తప్పకుండా చెల్లిస్తుందని చెబుతున్నప్పటికీ, పిల్లలను బయట ఉంచి తాళాలు వేయడం కరెక్ట్ కాదన్నారు. అద్దె బకాయిలకు సంబంధించిన వివరాలు తెప్పించుకొని వాటిని



విడుదల చేసేందుకు సమాయత్తమవుతున్న తరుణంలో ఎవరో చెప్పిన మాటలు విని పాఠశాల భవనాలకు తాళాలు వేయడం కరెక్ట్ కాదని మంత్రి అన్నారు. తాను సంక్షేమ శాఖ మంత్రిగా భవన యజమానులకు విజ్ఞప్తి చేస్తున్నానని, వెంటనే తాళాలు తీయాలని, లేని పక్షంలో ప్రభుత్వ పరంగా చర్యలుంటాయని హెచ్చరించారు.పాత బకాయిలు ఇప్పించే బాధ్యత తాము తీసుకుంటామని భరోసా ఇచ్చారు. విద్యా బోధనకు ఆటంకం కలిగిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని అన్నారు. గురుకులాల ప్రిన్సిపాల్స్, ఆర్సీవోలు ఎక్కడైనా యజమానులు ఇబ్బంది పెట్టనట్లయితే సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని

## హైదరాబాద్‌కు మూడు వైపులా సముద్రం ఉందట...సీఎం రేవంత్ వ్యాఖ్యలు వైరల్..?

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 15: వికారాబాద్‌లో వీఎల్ఎఫ్ రాడార్ కేంద్రానికి శంకుస్థాపన సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..హైదరాబాద్ నగరానికి, తెలంగాణకు మూడు వైపులా సముద్రం ఉందన్నారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై తెలంగాణ మేధావి లోకం, నెటిజన్లు విమర్శలు గుప్పిస్తున్నారు. హైదరాబాద్ నగరానికి, తెలంగాణకు మూడు వైపులా సముద్రం ఎక్కడుంది..? ఉంటే ఆ సముద్రాల పేర్లు ఏంటో చెప్పాలని రేవంత్ రెడ్డికి మేధావులు, నెటిజన్లు చురకలంటిస్తున్నారు. హుస్సేన్ సాగర్, గండిపేట్, హిమాయత్ సాగర్‌లను రేవంత్ రెడ్డి సముద్రం అనుకుంటున్నారేమో అని వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. రేవంత్ సముద్రం వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



### రెండు వేల మందితో డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్..

## ఉన్నతాధికారులతో సీఎస్ చర్చలు

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 15: రాష్ట్రంలో సుమారు 2000వేల మందితో తెలంగాణ రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (టీజీడీఆర్ఎఫ్) ఏర్పాటు చేస్తున్నామని సీఎస్ శాంతి కుమారి తెలిపారు. మంగళవారం సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ జితేందర్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో సమావేశమై 'తెలంగాణ రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్' ఏర్పాటు ప్రతిపాదనలపై చర్చించారు. ఇటీవల రాష్ట్రంలో సంభవించిన వరదలు, లోతట్టు ప్రాంతాలు నీట మునిగిన ఘటనల నేపథ్యంలో అగ్నిమాపక శాఖకు చెందిన 10 బృందాలు, తెలంగాణ స్పెషల్ పోలీస్ బెటాలియన్‌లోని 10 కంపెనీలను వినియోగించి 'తెలంగాణ రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్' ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. సుమారు 2000 మందితో కూడిన బలమైన బలగాలను ఏర్పాటు



చేసేందుకు, అవసరమైన బడ్జెట్ కూడా సీఎం మంజూరు చేశారని సీఎస్ తెలిపారు.వరదలు, అగ్ని ప్రమాదాలు, ఇతర విపత్తుల సమయంలో అప్రమత్తంగా ఉండేందుకు సిబ్బందికి శిక్షణ ఇవ్వాల్సిన అవసరముందని ఆమె అన్నారు. వచ్చేనెల మొదటి వారం నుంచి సిబ్బందికి మొదటి బ్యాచ్ శిక్షణను ప్రారంభించాలని సీఎస్ వెల్లడించారు. రెస్క్యూ ఆపరేషన్‌లకు అవసరమైన వాహనాలు, పరికరాలు, వ్యక్తిగత రక్షణ, ఇతర సాధనాల సేకరణ గురించి కూడా సమావేశంలో చర్చించారు.

హైదరాబాద్, రాజన్న సిరిసిల్ల, మహబూబ్ నగర్, జనరల్

ఈ–పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాలి NEWS


Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

బుధవారం 16 అక్టోబరు 2024




## సీతక్క, ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు మహారాష్ట్రలో... ఏఐసీసీ కీలక బాధ్యతలు



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 15:మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్కలకు ఏఐసీసీ కీలక బాధ్యతలను అప్పగించింది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో సీనియర్ అబ్జర్వర్లుగా వారిని నియమించింది. మహారాష్ట్ర, ఝూర?ండ్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ పరిశీలకులను నియమించింది. ఈ మేరకు ఏఐసీసీ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ జాబితాలో తెలంగాణ నుంచి ముగ్గురికి చోటు దక్కింది. మహారాష్ట్రలోని ఐదు డివిజన్లకు 11 మందిని నియమించగా... ఇందులో ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క ఉన్నారు. ఇక, ఝూర?ండ్‌కు తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కతో పాటు ఆ పార్టీ సీనియర్ నేతలు తారిక్ అన్వర్, అధిర్ రంజన్ చౌదరిని పరిశీలకులుగా నియమించారు.

## రేవంత్ రెడ్డి ఊసరవెల్లిలా మారారు: హరీశ్ రావు



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 15: అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి ఊసరవెల్లిలా మారారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పోలీస్ కానిస్టేబుళ్లకు జరుగుతున్న శ్రమ దోపిడీపై అసెంబ్లీలో రేవంత్ మాట్లాడారని... ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత మరోలా వ్యవహరిస్తున్నారని చెప్పారు. తెలంగాణ స్పెషల్ పోలీస్ కానిస్టేబుళ్లకు 15 రోజులకు ఒకసారి బదులు... నెలకు ఒకసారి ఇంటికి వెళ్లేలా లీవ్ మాన్యువల్ ను మార్చారని విమర్శించారు. కుటుంబాలకు వారాల పాటు దూరం చేయడమే పోలీసులకు మీరు ఇచ్చిన దసరా, దీపావళి గిఫ్ట్ అని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏఆర్, సివిల్, ఇతర విభాగాల పోలీసులకు 15 రోజుల టీఏ ఇచ్చేదని... కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత దాన్ని 7 రోజులకు కుదించిందని హరీశ్ విమర్శించారు. సివిల్ పోలీసులు ఉపయోగించే వాహనాల డీజిల్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పోలీస్ స్టేషన్ల నిర్వహణకు నిధులు విడుదల చేయడం లేదని మండిపడ్డారు. ఈ నిధుల కోసం సీఐలు ప్రభుత్వం వద్ద పైరవీలు చేసే దుస్థితి వచ్చిందని అన్నారు.

## యజమాని మరణం తట్టుకోలేక పెంపుడు కుక్క కన్నుమూత..కన్నీరుమున్నీరైన కుటుంబం



ఇయ్యాల్టి న్యూస్, కరీంనగర్, అక్టోబర్ 15: కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల కేంద్రంలో జరిగిన ఈ ఘటన చూసిన ప్రతి ఒక్కరిని కంటనీరు పెటపెట్టించింది. జమ్మికుంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తుమ్మేటి సమ్మిరెడ్డి నెలరోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందాడు. తనను అల్లారుముద్దుగా పెంచుకున్న కుక్క (క్యాచ్ ఫార్ ల్యాబ్) యజమాని కనిపించకపోవడంతో తిండి తిప్పలు మానేసి ప్రతి రోజు యజమాని ఫోటో ముందు కూర్చుని దీనంగా ఉంటుంది. సమ్మిరెడ్డికి కుక్కలు అంటే ఎనలేని ప్రేమ ఎప్పుడూ ఎటు ప్రయాణం చేసిన వాకింగ్ చేసిన ఇంట్లో ఉన్న తన వెంట కుక్క ఉండేది యజమాని నెల రోజులైనా కనిపించకపోవడంతో తిండి తినలేక అటు యజమాని కనిపించకపోవడంతో బాధతో కృంగిపోయి సరిగా సమ్మిరెడ్డి నెలరోజుల దినం రోజు ఇటు ముందు అందరూ కనిపిస్తున్న తన యజమాని కనిపించకపోవడంతో బాధతో ఆ కుక్క నేలపైనే మృత్యువాత పడింది. అది గమనించిన కుటుంబ సభ్యులు సమ్మిరెడ్డి ఆత్మకు శాంతి చేకూరేలా లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించి గ్రామ శివారులోని ప్రాంతంలో పూడ్చిపెట్టారు కుక్క చనిపోవడాన్నీ చూసిన కుటుంబ సభ్యులతో పాటు బంధువులు కన్నీరు పెట్టుకున్నారు.

## హైదరాబాద్‌లో మరో దారుణం..
## సాఫ్ట్ వేర్ ఉద్యోగినిపై ఆటోలో అత్యాచారం..!



ఇయ్యాల్టి న్యూస్, క్రైం, అక్టోబర్ 15: హైదరాబాద్ నగరంలో మరో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఒక సాఫ్ట్ వేర్ ఉద్యోగినిపై ఆటో డ్రైవర్ అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ దారుణ ఘటన సోమవారం అర్ధరాత్రి గచ్చిబౌలి ప్రాంతంలో జరిగింది. తనపై జరిగిన అఘాయిత్యం గురించి గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ లో బాధితురాలు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడి కోసం గాలిస్తున్నారు. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం అర్ధరాత్రి గచ్చిబౌలి ప్రాంతంలోని ఆర్సీ పురంలో ఐటీ ఉద్యోగిని ఆటో ఎక్కింది. అర్ధరాత్రి 2.30 ప్రాంతంలో ఆమె ఎక్కిన ఆటో మసీద్ బండ ప్రాంతానికి చేరుకుంది. ఆ తర్వాత డ్రైవర్ దారి మళ్లించి నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి అక్కడ ఆమెపై డ్రైవర్ ఆటోలోనే అత్యాచారం చేశాడని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది.. అనంతరం ఆమెను మసీద్ బండ వద్దే వదిలేసి పోయాడని తెలిపింది. యువతి అమీర్‌పేటలోని ఓ నిర్మాణ సంస్థ కార్యాలయంలో పనిచేస్తుందని సమచారం.

## నేడు ఏపీ క్యాబినెట్ సమావేశం... కీలక పాలసీలపై తుది నిర్ణయం!



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, అక్టోబర్ 15: ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన నేడు రాష్ట్ర క్యాబినెట్ భేటీ జరగనుంది. రాష్ట్ర సచివాలయంలో జరగనున్న ఈ క్యాబినెట్ సమావేశంలో ఆరు నూతన పాలసీలపై చర్చించే అవకాశం ఉంది. ఈ నూతన పాలసీల అమలుకు సిద్ధమైన కూటమి ప్రభుత్వం, ముందుగా క్యాబినెట్ లో చర్చించనుంది. పారిశ్రామిక రంగాన్ని పరుగులు పెట్టించడం, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు, ఎన్నికల హామీ మేరకు ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు, పెట్టుబడులు ఆకర్షించేలా ఆయా శాఖల్లో నూతన పాలసీలు తీసుకురానున్నారు. ఈ పాలసీలపై అధికారులు మూడు నెలల పాటు విస్తృతస్థాయిలో కసరత్తులు చేసి, ఓ కొలిక్కి తీసుకువచ్చారు. ఇప్పటికే దాదాపు 10 శాఖల్లో నూతన పాలసీలను సిద్ధం చేశారు. ఇటీవల కాలంలో సీఎం చంద్రబాబు వరుసగా సమీక్షలు నిర్వహిస్తూ, పాలసీల రూపకల్పనపై అధికారులకు దిశానిర్దేశం చేస్తూ వచ్చారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, జాబ్ ఫస్ట్ ప్రధాన లక్ష్యంతో ఈ పాలసీలకు తుదిరూపు కల్పించారు. పారిశ్రామికాభివృద్ధి, ఎంఎస్ఎంఈ, ఎలక్ట్రానిక్స్, క్లీన్ ఎనర్జీ, ప్రైవేటు ఇండస్ట్రియల్ పార్కులు, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీలపై రేపు క్యాబినెట్ సమావేశంలో తుది నిర్ణయం తీసుకోనున్నారు.

## ఇద్దరు పిల్లల తల్లిపై మనసుపడ్డాడు.. ఆ తర్వాత క్రూర మృగంలా మారి..



ఇయ్యాల్టి న్యూస్, క్రైం, అక్టోబర్ 15: . హైదరాబాద్ సూరారం బాలిక హత్య కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. అనుమానితుడిగా తిరుపతి అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించడంతో కీలక విషయాలు బయటకొచ్చాయి. మొత్తం కుటుంబాన్ని చంపేందుకు నిందితుడి కుట్ర చేసినట్లు పోలీసులు గుర్తించారు. బాలిక తల్లిపై మనసుపడ్డ నిందితుడు తిరుపతి.. ఇద్దరు పిల్లలు, ఆమె భర్తను చంపేందుకు ప్లాన్ చేసినట్లు ఒప్పుకున్నాడు. దానిలో భాగంగానే.. పిల్లల్ని చంపేసి ముళ్ల పొదల్లో పడేయాలని నిర్ణయించుకుని ఒక బాలికను దారుణంగా హత్య చేసిన నిందితుడు.. మరో చిన్నారి హత్యకు సిద్ధమైనట్లు పోలీసుల విచారణలో వెల్లడి కావడం కలకలం రేపుతోంది. ఇక.. పాపను హత్య చేసి మేడ్చల్ అటవీ ప్రాంతంలో వేసినట్లు చెప్పడంతో ఆయా ప్రాంతాల్లో గాలించారు పోలీసులు. దాంతో.. అటవీ ప్రాంతంలో మూట కట్టి పడేసిన ఓ సంచిని స్వాధీనం చేసుకున్నారు. పాప డెడ్‌బాడీగా గుర్తించి.. పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు పోలీసులు.. కాగా.. గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బాసరగడి గ్రామంలో గోనె సంచిలో బాలిక మృతదేహం లభించినట్లు పోలీసులు తెలిపారు.అదిలాబాద్ జిల్లాకు చెందిన ప్రభాకర్ కుటుంబంతో సూరారంలో నివాసం ఉంటున్నాడు. ఈ నెల 12న కుమార్తె ఏం.జోష్న (7) కనిపించడం లేదని సూరారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత పోలీసులు బాలిక కోసం దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలోనే.. అనుమానంతో తిరుపతిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా.. అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనతో చిన్నారి కుటుంబంలో విషాదం నెలకొంది. 12 ఏళ్ల కుమార్తె హత్యపై తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రాజ్‌నాథ్ సింగ్ కాళ్లు మొక్కిన బండి సంజయ్



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 15: కేంద్ర సహాయమంత్రి, బీజేపీ సీనియర్ నేత బండి సంజయ్ కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కాళ్లు మొక్కారు. వికారాబాద్ జిల్లా దామగుండం రిజర్వ్ ఫారెస్ట్‌లో రాడార్ శంకుస్థాపన కార్యక్రమం కోసం రాజ్‌నాథ్ సింగ్ వచ్చారు. హైదరాబాద్ బేగం పేట విమానాశ్రయం చేరుకున్న కేంద్ర రక్షణ శాఖ మంత్రికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఘన స్వాగతం పలికారు. కిషన్ రెడ్డి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. కేంద్రమంత్రికి శాలువా కప్పిన బండి సంజయ్.. అంతకుముందు ఆయన పాదాలను తాకారు.

## గ్రూప్-1 పరీక్షల నిర్వహణకు లైన్ క్లియర్..ఈ నెల 21 నుంచి యథావిధిగా గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 15: తెలంగాణలో గ్రూప్–1 పరీక్షల నిర్వహణకు లైన్ క్లియర్ అయింది. ఈ నోటిఫికేషన్లను సవాల్ చేస్తూ పలువురు దాఖలు చేసిన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. దీంతో ఈ నెల 21 నుంచి గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలు యథావిధిగా జరగనున్నాయి. కాగా, ప్రిలిమ్స్‌లోని ఏడు ప్రశ్నలకు ఫైనల్ 'కీ'లో సరైన సమాధానాలు ఇవ్వలేదని పిటిషనర్లు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. వాటికి మార్కులు కలిపి మళ్లీ మెయిన్స్‌కు ఎంపిక అభ్యర్థుల జాబితాను విడుదల చేయాలని కోరారు. వీటిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటిషన్లను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది.



## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ తంగేళ్ల జ్యోతి రెడ్డి.

ఇయ్యాల్టి న్యూస్, మిడ్జిల్, అక్టోబర్ 15: మహబూబ్ నగర్ జిల్లా మిడ్జిల్ మండల కేంద్రంలోని పాక్స్ ఆవరణలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం బాదేపల్లి వ్యవసాయ కమిటీ చైర్మన్ తంగెళ్ల జ్యోతి. పీఎసీఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి.తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం వడ్లను కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఎన్నికల సమయంలో చెప్పిన మాట ప్రకారం ప్రభుత్వమే వడ్లను కొనుగోలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ తంగేళ్ల అల్వాల్ రెడ్డి , ఏఎంసీ డైరెక్టర్లు, పాక్స్ డైరెక్టర్లు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## లకోటియా స్కూలు విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేసిన కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి



ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 15: అంబర్ పేట నియోజకవర్గం అంబర్ పేట డివిజన్ సీపీఎల్ లకోటియా ప్రభుత్వ బడిలో భారత సేవాశ్రమం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భారత్ సేవాశ్రమం స్వామీజీలు మునీశ్వరానంద, వెంకటేశ్వర నంద తదితరులతో కలసి హాజరైన కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ..పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలతో పాటు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో రోహిణి, డిప్యూటీ ఈవో విజయలక్ష్మి, బీజేపీ నాయకులు జి.ఆనంద్ గౌడ్, ఏడెల్లి అజయ్ కుమార్, దాసోజు నాగభూషణంచారి, యశ్వంత్, బిక్షపతి, శ్యామ్ రాజ్, మైలారం రాజు తదితరులు ఉన్నారు.

నేషనల్, ఇంటర్నేషనల్ , క్రైం, వైరల్ న్యూస్


ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/



# లాభాల్లో ప్రారంభమై... నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్, అక్టోబర్ 15: దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిశాయి. మంగళవారం ఉదయం లాభాల్లో ప్రారంభమైన మార్కెట్లు... ఆ తర్వాత అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి. చివరకు నష్టాలను మూటకట్టుకున్నాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 152 పాయింట్లు కోల్పోయి 81,820కి పడిపోయింది. నిఫ్టీ 70 పాయింట్లు నష్టపోయి 25,057కి దిగజారింది. బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్:ఐసీఐసీఐ బ్యాంక్ (1.90%), భారతి ఎయిర్ టెల్ (1.26%), ఏషియన్ పెయింట్స్ (1.01%), అల్ట్రాటెక్ సిమెంట్ (0.83%), హెచ్సీఎల్ టెక్నాలజీస్ (0.76%). టాప్ లూజర్స్:బజాజ్ ఫైనాన్స్ (-2.73%), రిలయన్స్ (-2.09%), టాటా స్టీల్ (-1.67%), జేఎస్ డబ్ల్యూ స్టీల్ (-1.19%), టాటా మోటార్స్ (-1.14%).



## ఛీ.. ఛీ..నిజంగా కామానికి కళ్లు లేవు.. సమాధి నుండి బాలిక డెడ్ బాడీ తీసి సెక్స్...?

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 15: జార?ండ్ రాష్ట్రంలోని రాజ్‌గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ బాలిక మృతదేహాన్ని సమాధి నుంచి బయటకు తీసి అత్యాచారం చేసిన ఘటన ఆదివారం రాత్రి వెలుగు చూసింది. ఘటనకు సంబంధించి అందిన సమాచారం ప్రకారం, రాజ్‌గంజ్ ప్రాంతంలోని శ్మశానవాటికలో బాలిక మృతదేహాన్ని ఖననం చేశారు. మృతదేహాన్ని సమాధి నుంచి బయటకు తీసిన తర్వాత ఇద్దరు బాలురు అత్యాచారానికి పాల్పడ్డారు. అత్యాచార ఘటన వెలుగులోకి వచ్చిన వెంటనే ముస్లిం వర్గాలకు చెందిన ప్రజలు ఆగ్రహంతో ఊగిపోయారు. దీంతో కోపోద్రిక్తులైన ప్రజలు వీరంగం సృష్టించడం ప్రారంభించారు. ఘటనపై సమాచారం అందిన వెంటనే రాజ్‌గంజ్ పోలీసులు ఇద్దరు యువకులను అదుపులోకి



తీసుకున్నారు. వారిపై విచారణ ప్రారంభించారు. ఈ విషయంలో సదరు ఇద్దరు నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటే తప్ప తమ ఆగ్రహం ఆగదని నిరసనకారులు తెలపగా.. పోలీసులు అందరినీ శాంతింపజేసి ఇంటికి పంపించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనకు పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆగ్రహించిన ప్రజలకు పోలీసులు హామీ ఇచ్చారు. ఈ ఘటనపై ఎస్‌డిపిఓ పురుషోత్తం సింగ్ ప్రకటన కూడా చేసారు. రాజ్‌గంజ్ పోలీస్ స్టేషన్‌లో ఉన్న సమాధిని తారుమారు చేసినట్లు మాకు సమాచారం అందిందని ఆయన అన్నారు. దీని తర్వాత మేము సంఘటనా స్థలానికి చేరుకున్నామని, అక్కడికి వెళ్లి చూడగా ఒక సమాధి నుంచి కొద్దిగా మట్టిని తొలగించారని, అయితే మృతదేహం సమాధిలోనే ఉందని తెలిపారు. అయితే నిరసనకారులు మృతదేహాన్ని తారుమారు చేశారని ఆరోపించారని, ఆ విషయం పై మేము దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## టీవీ రిమోట్ కోసం అన్నదమ్ముల గొడవ..తమ్ముడిని కత్తితో పొడిచి చంపేసిన అన్న..

ఇయ్యాల్టి న్యూస్, క్రైం, అక్టోబర్ 15: ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహర్‌లో ఓ సంచలన ఘటన వెలుగులోకి వచ్చింది. టీవీ ఛానల్ మార్చే విషయంలో అన్నదమ్ములిద్దరి మధ్య వివాదం నెలకొంది. సోదరులు ఇద్దరూ ఒకరితో ఒకరు గొడవపడ్డారు. ఛానెల్ మార్చుకునే విషయంలో వచ్చిన గొడవల్లో అన్నయ్యకు ఆగ్రహం వచ్చి.. కత్తి తీసుకుని తమ్ముడిని పొడిచి హత్య చేశాడు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో గందరగోళం నెలకొంది. ఈ ఘటనపై ఇరుగుపొరుగు వారు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని అదుపులోకి తీసుకుని పోస్టుమార్టంకు తరలించారు. నిందితుడైన సోదరుడిని అరెస్టు చేశారు. కుమారుడి మరణవార్తతో తల్లి ఒక్కసారిగా షాక్‌కు గురైంది. ఈ ఘటన నగర్ కొత్వాలి నాయగావ్ ధామిడా పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇరుగుపొరుగు చెప్పిన ప్రకారం హత్య చేసిన యువకుడు డ్రగ్స్ బానిస. తండ్రి ఎప్పుడో చనిపోయాడు. అయినా సరే ఇంటికి పెద్ద కొడుకైనా సరే ఏ



విధమైన పని చేయకుండా బలాదూర్ గా తిరుగుతాడు. తల్లి కుటుంబాన్ని పోషించడానికి బులంద్‌షహర్‌లో పనిచేస్తోంది. ఈ ఘటన జరిగినప్పుడు ఇంట్లో ఎవరూ లేరు. నిందితుడు తన తమ్ముడి కడుపులో పలుమార్లు కత్తితో పొడిచాడు. హత్య చేసిన తర్వాత ఇంటి పైకప్పుపైకి కత్తిని పట్టుకుని చేరుకున్నాడు. హత్యకు ఉపయోగించిన కత్తిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నయాగావ్ దమీద నివాసి అనిత భర్త మరణించడంతో తన కుటుంబం పోషణ కోసం చాలా కష్టపడుతోంది. అనితకు ముగ్గురు కొడుకులు. సోమవారం ఉదయం ఎప్పటిలాగే పనికి వెళ్లింది. ఇంట్లో ఇద్దరు కుమారులు బిట్టు, అభిషేక్ ఉన్నారు. వీరిద్దరూ టీవీ చూస్తున్నారు. ఇంతలో చానల్ మార్చే విషయంలో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. రిమోట్ విషయంలో గొడవలు మొదలైంది. హటాత్తుగా అన్నయ్య బిట్టు కత్తి తీసుకొచ్చి అభిషేక్‌పై దాడి చేశాడు. కడుపులో పలుమార్లు కత్తితో పొడిచాడు. తమ్ముడిని హత్య చేసిన తర్వాత బిట్టు చేతిలోని కత్తితో ఇంటి పైకప్పుకు చేరుకున్నాడు. టెర్రస్‌పై ఉన్న బిట్టు చేతిలో కత్తితో ఉండడం చూసి ఇరుగుపొరుగు వారికి అనుమానం వచ్చింది. ఇంట్లోకి వెళ్లి చూసేసరికి అక్కడ అభిషేక్ మృతదేహం కనిపించింది. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితుడు బిట్టును అదుపులోకి తీసుకున్నారు. హత్యకు ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. ఈ ఘటనపై మృతుడి తల్లికి సమాచారం అందించారు. వార్త తెలియగానే ఆమె కన్నీరు మున్నీరుగా విలపించింది. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.

## 'హాయ్ ఫ్రెండ్స్.. ఇది మా ఫస్ట్ నైట్'..అంటూ నెట్టింట్లో వీడియో షేర్ చేసిన శరం తప్పిన జంట...?

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 15: ప్రస్తుతం సోషల్ మీడియా ప్రతీ ఒక్కరి జీవితాల్లోనూ ఓ భాగమైపోయింది. లైకులు, ఫాలోవర్ల కోసం తమ జీవితంలో జరిగిన ప్రతీ అంశాన్ని నెట్టింట షేర్ చేస్తున్నారు కొందరు. ఇక మరికొందరైతే ఫేమస్ అవ్వడం కోసం నాలుగు గోడల మధ్య జరగాల్సిన విషయాలను కూడా నలభై మందికి తెలిసేలా చేస్తున్నారు. ఇక తాజాగా ఈ కోవకు చెందిన ఓ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. కొత్తగా పెళ్లైన జంట తమ ఫస్ట్ నైట్ వీడియోను షేర్ చేసి.. రచ్చ చేశారు. వైరల్ వీడియో ప్రకారం.. కొత్త పెళ్లైన జంట తమ రొమాంటిక్ మూమెంట్స్ ఎంజాయ్ చేస్తున్నట్టు మీరు



చూడవచ్చు. ఆ మధుర క్షణాలను వారు కెమెరాలో బంధించి.. ఫస్ట్ నైట్ రోజు మేము ఏం ఏం చేశామోనని క్యాప్షన్ పెట్టి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అది ప్రస్తుతం ఇంటర్నెట్‌లో తెగ చక్కర్లు కొడుతోంది. కాగా, ఈ వీడియోపై నెటిజన్లు వరుసగా కామెంట్స్ చేస్తున్నారు. అలాగే వారు చేసిన ఈ యాక్ట్‌కి మండిపడుతున్నారు. నేటి యువత లైకుల కోసం హద్దులు మీరుతున్నారు అని కొందరు కామెంట్ చేయగా.. యువత మన సంస్కృతిని మర్చిపోతున్నారని ఇంకొందరు వాపోయారు. ఇలా ఈ కొత్త జంట తమ ప్రైవేట్ వీడియోను ఇంటర్నెట్‌లో షేర్ చేసి నెటిజన్లు ముందు విమర్శల పాలయ్యారు.

## భారత్‌పై ఆంక్షలు విధించేందుకు సిద్ధమైన కెనడా..ఎందుకంటే...?


ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 15: ప్రో- ఖలీస్తాన్ పోరులే లక్ష్యంగా చేసుకుని నేర కార్యకలాపాలకు భారత్ మద్దతు ఇస్తోందని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపించడంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగిపోయాయి. ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య జరిగిన దగ్గరి నుంచి భారత్‌తో గొడవకు కెనడా ప్రయత్నిస్తుంది. తన బుద్ధిని మాత్రం మార్చుకోవడం లేదు. ఇప్పుడు ఏకంగా భారత్‌పై ఆంక్షలు విధించేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఆ దేశ విదేశాంగ మంత్రి మెలానీ జోలీ ఆ అర్థం వచ్చేలా సంచలన వ్యాఖ్యలు చేశారు. నిర్ణయం తీసుకోవడానికి తాము రెడీగా ఉన్నామంటూ రెచ్చగొట్టేలా కెనడా విదేశాంగ



మంత్రి జోలీ రియాక్ట్ అయ్యారు. కాగా, హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య కేసులో భారత్ పై చేసిన ఆరోపణలకు సంబంధించిన సమాచారాన్ని యునైటెడ్ స్టేట్స్‌తో సహా ఫైవ్ ఐస్ ఇంటెలిజెన్స్ భాగస్వాములతో పంచుకున్నట్లు ట్రూడో పేర్కొన్నారు. అలాగే, భారత ప్రభుత్వం కెనడాలోని వ్యవస్థీకృత క్రైమ్ గ్రూపులతో కలిసి పని చేస్తోందని.. దోపిడీ, హత్య లాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. ఇక, కెనడా ప్రధాని చేసిన వ్యాఖ్యలకు ఇండియా ఘాటుగా స్పందించింది. తప్పుడు ఆరోపణలు చేస్తే.. తీవ్ర పరిణామాలన ఎదుర్కొవల్సి వస్తుందని హెచ్చరించింది.

## మహారాష్ట్రలో మోగిన ఎన్నికల నగారా.. పోలింగ్ ఎప్పుడంటే..!

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, అక్టోబర్ 15: దేశంలో మరోసారి ఎన్నికల నగారా మోగింది. మహారాష్ట్ర, జార?ండ్ శాసనసభ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. మహారాష్ట్రలో ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. నవంబర్ 20న ఓటింగ్ జరగనుంది. ఎన్నికల ఫలితాలు మాత్రం నవంబర్ 23న వెలువడనున్నాయి. ఇక జార?ండ్‌లో రెండు విడతల్లో పోలింగ్ జరగనుంది. నవంబర్ 13, 20న పోలింగ్.. ఎన్నికల ఫలితాలు మాత్రం నవంబర్ 23న విడుదలకానున్నాయి. నవంబర్ 26తో



మహారాష్ట్ర అసెంబ్లీ కాలపరిమితి ముగుస్తుండగా.. జార?ండ్‌లో 2025, జనవరి 5తో కాలపరిమితి ముగుస్తుంది. మహారాష్ట్రలో 288 స్థానాలు ఉండగా.. 9.63 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. జార?ండ్‌లో 81 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. 2.6 కోట్ల మంది ఓటర్లున్నారు. హర్యానా, జమ్మూకాశ్మీర్‌లో విజయవంతంగా పోలింగ్ ముగిసినట్లు సీఈసీ రాజీవ్‌కుమార్ తెలిపారు. జమ్మూకాశ్మీర్‌లో అయితే ఎలాంటి హింస జరగకుండా ప్రశాంతంగా పోలింగ్ ముగిసిందని స్పష్టం చేశారు. ఇటీవలే హర్యానా, జమ్మూకాశ్మీర్‌లో ఎన్నికల ప్రక్రియ ముగిసింది. హర్యానాలో బీజేపీ విజయం సాధించగా.. జమ్మూకాశ్మీర్‌లో ఎన్సీ-కాంగ్రెస్ కూటమి గెలిచింది. కానీ ఇంకా ఎక్కడ కొత్త ప్రభుత్వాలు ఏర్పడలేదు.



## ఎస్ సీ ఓ సమ్మిట్ కోసం పాకిస్తాన్ లో జైశంకర్..

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 15: షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ యొక్క కౌన్సిల్ ఆఫ్ హెడ్స్ ఆఫ్ గవర్నమెంట్ 23వ సమావేశం కోసం భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పాకిస్తాన్ చేరుకున్నారు. ఇస్లామాబాద్‌లో ల్యాండ్ అయిన జైశంకర్‌కి అక్కడి అధికారులు ఆహ్వానం పలికారు. రెండు రోజుల పాటు ఈ సమావేశాలు జరగనున్నాయి. కాశ్మీర్, సీమాంతర ఉగ్రవాదం వంటి సమస్యలతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. దాదాపుగా 9 ఏళ్ల తర్వాత భారత్ నుంచి ఓ విదేశాంగ మంత్రి పాకిస్తాన్ వెళ్లడం ఇదే తొలిసారి. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు అంత గొప్పగా లేకున్నా.. ఎస్‌సీఓ సమావేశం కావడంతో భారత్ నుంచి జైశంకర్ పాకిస్తాన్ వెళ్లారు. తన పర్యటన గురించి ఇటీవల జైశంకర్ మాట్లాడుతూ.. నేను అనేక దేశాలకు చెందిన ఎస్‌సీఓ కార్యక్రమానికి వెళ్తున్నానని, భారత్-పాక్ సంబంధాల గురించి చర్చించడానికి వెళ్లడం లేదని స్పష్టం చేశారు. అయితే, పాక్ మీడియా మాత్రం జైశంకర్ రావడాన్ని ప్రముఖంగా ప్రస్తావిస్తోంది. ఇదిలా ఉంటే, మరోవైపు భద్రతా కారణాల దృష్ట్యా పాకిస్తాన్ ఆర్మీ, ఇతర అధికారులు రాజధాని ఇస్లామాబాద్-రావల్పిండిని పూర్తిగా లాక్‌డౌన్ చేశారు. సోమవారం నుంచి ప్రభుత్వం మూడు రోజులు సెలవులు ప్రకటించింది. వివిధ దేశాల నుంచి అధికారులు వస్తుండటంతో వారి భద్రతను నిర్ధారించడానికి ప్రజల రాకపోకల్ని పరిమితం చేసింది. అనేక వ్యాపారాలు, స్కూల్స్, మ్యారేజ్ హాల్స్‌ని మూసేశారు. ఇటీవల ఖైబర్ ఫఖ్తుంఖ్వా, బలూచిస్తా, సింధ్ ప్రాంతాల్లో ఉద్రిక్తతలు పెరిగాయి. మరోవైపు మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ మద్దతుదారులు నిరసనలు మిన్నంటుతున్నాయి. ఇటీవల కరాచీ జిన్నా అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద ఆత్మాహుతి దాడి జరగడంతో ఇద్దరు చైనీయులు మరణించారు. ఈ నేపథ్యంలోనే భద్రతను కట్టుదిట్టం చేసింది.



## రీల్స్ కోసం హంగామా..?.. గేదె మూత్రం, పేడతో ఏకంగా..?

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 15: ప్రస్తుత కాలంలో మనిషి నిజ జీవితంలో కంటే సోషల్ మీడియాలో గడిపేస్తున్నాడన్న నిజంలో ఎటువంటి సందేహం అవసరం లేదు. ప్రతి ఒక్కరి దగ్గర స్మార్ట్ ఫోన్ ఉండడంతో చాలామంది రోజులో చాలావరకు సోషల్ మీడియాకు అంకితం అవుతున్నారు. ఇది ఇలా ఉంటే.. మరికొందరు సోషల్ మీడియాలో పాపులర్ చేయకూడని చేయకూడని పనులు చేస్తూ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇలా రీల్స్ చేస్తున్న సమయంలో చాలామంది రిస్క్ తీసుకొని చివరికి ప్రాణాలు కోల్పోయిన వారు కూడా ఉన్నారు. ఈ నేపథ్యంలో అనేకమంది వికలాంగులు కూడా అయ్యారు. కంటెంట్ కోసం చిత్ర విచిత్ర పనులు చేస్తూ పేరు తెచ్చుకోవాలని తెగ ఆరాటపడుతున్నారు. తాజాగా పునీత్ సూపర్ స్టార్ అని పిలవబడే ప్రకాష్ కుమార్ చేసిన పని ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చలకు దారితీస్తోంది. ఇంతకు అతడు ఏం చేశాడన్న విషయాన్ని చూస్తే.. పునీత్ సూపర్ స్టార్ గా ప్రసిద్ధి చెందిన ప్రకాష్ కుమార్ అతి ఉత్సాహం చూపించిన రెండు వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. హాస్యబరితమైన వీడియోలకి ప్రసిద్ధి చెందిన ఆయన తాజాగా ఒక వీడియోలో గేద మూత్రం నేరుగా తాగుతున్నట్లుగా కనపడుతుంది. మరో వీడియోలో గేద పేడతో అతని ముఖానికి మొత్తం పూసుకోవడం, అలాగే అదే ప్రదేశంలో కింద పడి దొర్లడం లాంటి పనులు చేయడం మనకు కనబడుతుంది. ఈ వీడియోలకు ఇప్పటివరకు ఓ వీడియోకి మూడు మిలియన్స్ పైగా వ్యూస్ రాగా.. మరో వీడియోకి 7 మిలియన్ వ్యూస్ వచ్చాయి. ఈ వీడియో చూసిన సోషల్ మీడియా వినియోగదారులు రకరకాలుగా స్పందిస్తున్నారు. కంటెంట్ క్రియేషన్ కోసం మరి ఇంతలా అతి చేయాల్సిన అవసరం లేదంటూ కొందరు కామెంట్ చేస్తుండగా.. మంచి విషయాలను కూడా నువ్వు వక్రీకరిస్తున్నావు అంటూ మరికొందరు ఘాటుగా స్పందిస్తున్నారు.



## గ్లోబల్ డిజిటల్ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించండి: ప్రధాని మోదీ

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, అక్టోబర్ 15: టెలికాంతో పాటు దాని సంబంధిత టెక్నాలజీలో భారత్ మేటి దేశంగా ఎదుగుతున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఢిల్లీలో జరుగుతున్న ఇంటర్నేషనల్ టెలికమ్యూనికేషన్ యూనియన్ సదస్సులో మంగళవారం ఆయన మాట్లాడారు. భారత్‌లో 120 కోట్ల మంది మొబైల్ యూజర్లు ఉన్నారని, 95 కోట్ల మంది ఇంటర్నెట్ యూజర్లు ఉన్నారన్నారు. ప్రపంచవ్యాప్తంగా 40 శాతం రియల్ టైం డిజిటల్ లావాదేవీలు భారత్‌లో జరుగుతున్నట్లు మోదీ చెప్పారు. డిజిటల్ కనెక్టివిటీ చాలా కీలకమైన టూల్‌గా మారినట్లు తెలిపారు. గ్లోబల్ డిజిటల్ ఫ్రేమ్‌వర్క్‌కు చెందిన రూల్స్‌ను రూపొందించాలని ప్రధాని మోదీ కోరారు. టెక్నాలజీని సామరస్యపూర్వకంగా వాడేందుకు ఏం చేయాలి, ఏం చేయవద్దో అన్న అంశాలపై రూల్స్‌ను ఫ్రేమ్ చేయాలని ప్రధాని మోదీ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా యూజర్ల కోసం ఏవియేషన్ రంగం ఎలాంటి రూల్స్‌ను రూపొందించిందో.. అలాగే డిజిటల్ వరల్డ్ కోసం నియమనిబంధనలు తయారు చేయాలని ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో గ్లోబల్ సంస్థలు ఒక్కటి కావాలన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఎథికల్‌గా వాడే అంశంపై కూడా వర్కౌట్ చేయాలన్నారు. ప్రస్తుతం దేశంలోని అనేక ప్రాంతాల్లో 5జీ టెలికాం సేవలు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. 6జీ ఏర్పాటు కోసం కూడా పనులు మొదలైనట్లు తెలిపారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

బుధవారం 16 అక్టోబరు 2024

04

చూసి ముర్వాలే

## పుకార్లపై స్పందించిన నాగ చైతన్య టీమ్



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 15:అక్కినేని నాగ చైతన్య మరో వెబ్ సిరీస్‌లో నటించనున్నారని ఇటీవల సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అంతే కాకుండా ఆ ప్రాజెక్టుపై సంతకం చేశారని కూడా వార్తలు వెలువడ్డాయి. అయితే దీనిపై నాగ చైతన్య టీమ్ స్పందిస్తూ, ఆ వార్తలను ఖండించింది. ఆ వార్తల్లో నిజం లేదని స్పష్టం చేసింది. ప్రస్తుతం నాగ చైతన్య 'తండేల్' మూవీపైనే దృష్టి పెట్టారని టీమ్ తెలిపింది. నాగ చైతన్య నటించిన తొలి వెబ్ సిరీస్ 'దూత' ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. దీంతో ఆయన మరో సిరీస్‌లో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఇటీవల ప్రచారం జరిగింది. దీంతో ఆ రూమర్స్‌ను టీమ్ ఖండించింది. కాగా, ప్రస్తుతం నాగ చైతన్య నటిస్తున్న 'తండేల్' పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతోంది. శ్రీకాకుళం జిల్లా డి మత్స్యలేశం గ్రామంలో చోటు చేసుకున్న పలు సంఘటనల ఆధారంగా చందూ మొండేటి దర్శకత్వంలో 'తండేల్' మూవీ తెరకెక్కిస్తున్నారు. దేశభక్తి అంశాలతో పాటు ప్రేమకథతో రూపొందుతున్న ఈ మూవీలో రాజు అనే మత్స్యకారుడుగా నాగ చైతన్య నటిస్తున్నారు. నాగ చైతన్య సరసన హీరోయిన్‌గా సాయి పల్లవి నటిస్తోంది.



### ముద్దు సీన్స్‌లో మతిపోగొట్టిన హాట్ హీరోయిన్..

## 47ఏళ్లు వచ్చినా నో పెళ్లి, నో బాయ్‌ఫ్రెండ్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 15: బాలీవుడ్ స్టార్ హీరోయిన్స్‌లో ఈమె ఒకరు. 20ఏళ్ల క్రితమే కిస్ సీన్లతో అదిరిపోయే సినిమాలో నటించిన ఈ హాట్ లేడీ 47ఏళ్లు అయినా ఇప్పటికి సింగిల్‌గానే ఉంటోంది. బాలీవుడ్ నటి మల్లికా షెరావత్ తన మొదటి సినిమా 'మర్డర్'తోనే స్టార్ అయిపోయింది. 2004లో విడుదలైన ఈ సినిమాలో ఇమ్రాన్ హష్మీతో కలిసి పనిచేసింది. 'మర్డర్' సినిమా సక్సెస్ కావడంతో ఈ హాట్ నటి కెరియర్‌లో ఒక్కసారిగా వెలుగులు నింపింది. ఇటీవల, మల్లికా షెరావత్ తన రిలేషన్షిప్ స్టేటస్ గురించి మాట్లాడింది. 47 ఏళ్ల వయసులోనూ తాను ఒంటరిగానే ఉన్నానని బహిరంగంగానే చెప్పింది.

### ఏడుపు అంటే చాలా ఇష్టం.. అందుకే ఏడుస్తా: అనన్య పాండే.

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 15: చాలా మంది భామలు ఏడిస్తే అందంగా ఉంటారు. అలాగే ఈ అమ్మడు ఏడుపే తన అందానికి కారణం అని అంటుంది. ఏడ్చినప్పుడే తన అందం మరింతగా పెరిగిపోతుందని అంటుంది ఈ వయ్యారి బాలివుడ్ బ్యూటీ అనన్య పాండే. ఈ ముద్దుగుమ్మ బాలీవుడ్ లో వరుస సినిమాలతో ఫుల్ బిజీగా మారింది. అదే సమయంలో ఈ అమ్మడు తెలుగులో విజయ్ దేవరకొండ హీరోగా నటించిన లైగర్ సినిమాతో హీరోయిన్ గా తెలుగు ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది. పూరిజగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది.





### ఎలాంటి పాత్రకైనా రెడీ.. ఓపెన్‌గా చెప్పేసిన ఆర్జీవీ భామ ఆరాధ్యదేవి

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 15: సినిమా ఇండస్ట్రీలో కొత్త హీరోయిన్స్ కు కొదవే లేదు.. సినిమా సినిమాకు ఓ కొత్త అందం ప్రేక్షకులను పలకరిస్తూనే ఉంది. ఇప్పటికే ఇతర బాషలనుంచి చాలా మంది హీరోయిన్స్ మనదగ్గర సినిమాలు చేసి క్రేజ్ తెచ్చుకుంటున్నారు. అలాగే కొత్త భామలు కూడా బాగానే అవకాశాలు అందుకుంటున్నారు. ఇక ఇప్పుడు ఎక్కడ విన్నా ఓ ముద్దుగుమ్మ పేరు వినిపిస్తుంది. ఎక్కడ చూసిన ఆమె ఫొటోలే కనిపిస్తున్నాయి. ఆమె ఆర్జీవీ వదిలిన భామ ఆరాధ్యదేవి. మొదటి సినిమా రిలీజ్ కూడా కాలేదు.. కానీ ఆమె ఫాలోయింగ్ , క్రేజ్ చూస్తుంటే మెంటలెక్కాల్సిందే.. అందంతో కుర్రకారును కట్టిపడేస్తుంది ఆమె.. అంతే కాదు అవకాశాలు వస్తే ఎలాంటి పాత్ర అయిన రెడీ అంటుంది.. ఇంకా మొదటి సినిమా రిలీజ్ కూడా కాలేదు అప్పుడే ఎలాంటి పాత్రైనా సరే రెడీ అంటుంది. ఇంతకూ ఆమె ఎవరో కాదు . ఈ అమ్మడి అసలు పేరు శ్రీలక్ష్మీ సతీష్. 23 ఏళ్ల ఈ అందాల భామ ఇప్పుడు హీరోయిన్ గా మారి సినిమాలు చేస్తోంది.



### అమెరికాలో తెలుగు భామ.. ప్రియాంక జవాల్కర్ పోజులు..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 15:హీరోయిన్ ప్రియాంక జవాల్కర్ అమెరికాకు వెళ్లగా అక్కడ ఇలా హాట్ ఫోజులతో ఫొటోలు దిగి అలరిస్తుంది. అక్కడి ఫోటోలు నెట్టింట్లో వైరల్ గా మారాయి.

PUBLISHED AND PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA ..Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad,Telangana - 500013.
**RNI NO. T/TG/2024/ 1093** ..Mobile No : 7013794396, 9949152838 ,Website : www.eyyaltynews.comEMAIL ..ramannews9@gmail.com.